గుండెలరచేతుల్లో
భయంగుప్పెట్లో
ఆమెను
పరుగులెత్తించిన ఆ
దుండగులెవరు?


# భూత్ బంగ్లా

రాఘవరాజు
పట్టాభి
రామరాజు
కథ

శిల్పరేఖకు మెలకువ వచ్చింది. అయినా కళ్లు తెరవాలన్నా తెరవలేకపోతోంది. అదొక రకమైన గిడ్డీనెస్. క్లోరోఫాం ప్రభావం ఇంకా పనిచేస్తోంది. మెదడంతా బ్లాంక్‌గా వుంది. యుగాల తరబడి నిద్రకు మోహం వాచినట్లు కూరుకుపోతున్నాయి కళ్లు. అతి ప్రయత్నంమీద తెరిచింది కళ్లు. ఆల్చిప్పల్లాంటి కళ్లు విస్మయంతో రెపరెపలాడాయి ఒక్క క్షణం. మరుక్షణం విస్మయం స్థానంలో భయం జలపాతంలా దూకింది. అది తనిల్లు కాదు!

అదాటుగా తన ఒంటిని చూసుకుని తుళ్లిపడింది. నూలుపోగులేదు ఒంటిమీద. పంతొమ్మిదేండ్ల పరువం, అప్పుడే పుట్టిన పాపాయిలా! సిగ్గుతో చితికిపోయింది. వలయాకారంలో వున్న వాటర్ బెడ్‌మీద నగ్నంగా! ఏకాంతంగా!! తన ఒంటిని మరోసారి పరీక్షగా చూసుకుంది. తను మత్తులో వుండగా తనపై ఎలాంటి అత్యాచారమూ జరలేదని నిర్ధారించుకుంది. అయినా అరటి పండు తొక్క తీసినవాడు ఎక్కడైనా పండును తినకుండా వదిలేస్తాడా? సాయంత్రం కాలేజీనుండి ఇంటికి వస్తున్న తనని ఎవరో ఆగంతకులు మత్తుమందు వాసన చూపించి స్పృహ పోగొట్టారు. తర్వాత కారులోకి ఎక్కించడంవరకు లీలగా గుర్తుంది. అటుపై ఎంత ఆలోచించినా ఏమి జరిగిందో ఆమెకు గుర్తురావడంలేదు. వాటర్ బెడ్‌మీది బ్లాంకెట్‌ని ఒంటిచుట్టూ కప్పుకుని, ఆ ఇంటిని పరీక్షగా చూడసాగింది ఆమె.

గోడలు పొగమారి వున్నాయి. వెల్లవేసి



కొన్ని దశాబ్దాలై వుండొచ్చు. అక్కడక్కడా సిమెంట్ పెచ్చులు ఊడిపోయి, ఇటుకలు పైకి కనిపిస్తున్నాయి. అది విశాలమైన హాలులా వుంది. గోడలకు నిలువెత్తు తైలవర్ణచిత్రాలు వేలాడుతున్నాయి. సింహద్వారానికి ఇరువైపులా పులి తలలు తగిలించారు. దక్షిణంవైపు గోడకి వేలాడదీసిన తైలవర్ణచిత్రం భయంకరంగా వుంది. కుడిచేతిలో

యమపాశాన్ని పట్టుకుని, మహిషాన్నెక్కి కూర్చున్న యమధర్మరాజు చిత్రమది! దాని ప్రక్కన ఇంటు మార్కు ఆకారంలో దాలుకు తగిలించిన దాదాపు మీటరు పొడవున్న రెండు పట్టా కత్తులు, హాలంతా రక్తంలా పరచుకున్న ఎర్రని బెడ్ లైట్ కాంతిలో రక్తదాహంతో మౌనంగా రోదిస్తున్నట్లున్నాయి. పక్క గదుల్లో కొంతమంది మనుషులున్నారనడానికి సాక్ష్యంగా మూసిన తలుపుల మధ్యనుండి కనిపిస్తున్న సన్నని వెలుగు, తగ్గుస్వరంలో వినిపిస్తున్న మాటలు, నవ్వులు — గ్లాసుల చప్పుడు. ఆ ఇల్లు ఊడ్చి ఎంత కాలమైందో అంగుళం మందాన పేరుకుపోయి వుంది దుమ్ము. వాటిపైన గబ్బిలాల పెంట. అదోరకమైన చెడువాసన వేస్తోంది గదిలో. కడుపులో దేవినట్లయింది శిల్పరేఖకు. అది పగలో రాత్రో టైమెంతయిందో ఆమెకు అంతుబట్టలేదు. బహుశా రాత్రే అయ్యుండచ్చు అనుకుంది మనసులో. కనీసం టైమెంతయిందో తెలుసుకుందామని, అలవాటుకొద్దీ ఎడమ ముంజేతిని కళ్లముందుకు తెచ్చుకుంది. అది బోసిగా వెక్కిరించడంతో నిట్టూర్చింది. ఇంతలో రెక్కలు టపటపా కొట్టుకుంటూ అడుగు పొడవున్న ఓ గబ్బిలం, ఆమె మొహం మీదుగా ఎగురుకుంటూ వెళ్లింది. అప్రయత్నంగా కెవ్వుమని అరిచింది శిల్పరేఖ.

ఎదుట వున్న గది తలుపులు తెరుచుకున్నాయి. "హల్లో స్వీటీ! మెలకువొచ్చిందా? గుడ్" అంటూ ఓ గెడ్డం యువకుడు హాల్లోకి వచ్చాడు. పాతికేండ్లకు మించకపోవచ్చతడి వయస్సు. మొహమంతా చెదలు తిన్నట్లు స్ఫోటకపు మచ్చలతో వికృతంగా వుంది. ఆ మచ్చల్ని కప్పిపుచ్చడానికే వాడు గడ్డం పెంచి వుండొచ్చు బహుశా! ఆరడుగులకు మించి రెండు మూడంగుళాలు వుంటుందతడి ఎత్తు. బలిష్టంగా వున్నాడు. కళ్లు చింతనిప్పుల్లా ఎర్రగా, క్రౌర్యానికి ప్రతీకగా వున్నాయి. బ్లూకలర్ జీన్స్‌లో రఫ్‌గా వున్నాడు. దాదాపు పన్నెండు అడుగుల ఆఫ్రికన్ కోబ్రా అతడి బలిష్టమైన మెడకి చుట్టుకుని పడగెత్తి ఆడుతోంది. దాని పడగ రెండు అరచేతులు విప్పార్చినంత వెడల్పు వుంది. పెద్ద పెద్ద నల్లటి పొడలతో ఒళ్లు గగుర్పొడిచేవిధంగా వుంది. అతడి ఎడమ చేతిలో గాజుగ్లాసు. అందులో ఇంపోర్టెడ్ స్కాచ్. ఒక్కో గుక్క సిప్ చేస్తూ మెల్లగా శిల్పరేఖను సమీపించాడు.


"ఆడదాని అందాలు మగాడు దోచుకునేందుకే కానీ, దాచుకునేందుకు కాదు హనీ! అయినా ఇప్పుడా దాచుకోవడం? ఇటీజ్ టూ లేట్!" అంటూ షర్ట్ పాకెట్‌లోనుండి ఓ కవర్ని తీసి ఆమె ఒడిలో పడవేశాడు. ఆమె కవర్ని తెరిచి అందులోని ఫోటోలు ఒక్కొక్కటే చూస్తుంటే, ఆమె మొహంలో మారుతున్న భావాల్ని ఆనందంగా పరిశీలించసాగాడు. అవన్నీ ఆమె క్లోరోఫాం మత్తులో వుండగా రకరకాల భంగిమల్లో పోలరాయిడ్ కెమెరాతో తీసిన ఆమె నగ్నఫోటోలు, శిల్పరేఖ వాటిని కసిగా ముక్కలుముక్కలుగా చింపి ఓ మూలకు విసిరికొట్టింది. అవమానంతో, బాధతో,నిస్సహాయతతో ఆమె మొహం ఎర్రబడింది. "వెల్! ఆ ఫోటోలంటే చింపేశావు. మరి మా దగ్గరు

న్న నెగిటివ్‌ల మాటేమిటి? సపోజ్ అవి వింపేశావనుకో? మా మనసుల్లో ముద్రించుకున్న నీ నగ్న స్వరూపం మాటేమిటి?'' అంటూ అతను విరగబడి నవ్వాడు. వంగి ఆమె కప్పుకున్న బ్లాంకెట్‌ని దూరంగా విసిరేశాడు. ఆఫ్రికన్ కోబ్రాని అంత దగ్గరగా చూడడంతో ఒళ్లు గగుర్పొడిచి భయంతో వణికిపోసాగింది శిల్పరేఖ.

''డోంట్ బీ ఫ్రైటెన్డ్ బేబీ! దిసీజ్ మై డొమెస్టిక్ ఎనిమల్! నా ఆజ్ఞ లేనిదే ఇది ఎవరికీ ఎటువంటి హాని చేయదు. హార్మ్‌లెస్! ఆల్మోస్ట్ గంగిగోవులాంటిదనుకో!'' హామీ ఇచ్చాడు అతడు.

పైన ఆచ్ఛాదనగా వున్న బ్లాంకెట్‌ని అతడు లాగిపారేయడంతో ఆమె సిగ్గుతో కుంచించుకుపోయింది. తల వంచుకుని గువ్వలా కాళ్లు ముడుచుకుని కూర్చుంది. భర్త ఎదుట పూర్తి నగ్నంగా కనిపించడానికే భారతనారి సంకోచిస్తుంది. అలాంటిది పరపురుషుడి ఎదుట ఇలా... ఉన్న పళాన తన శరీరం పాతాళానికి దిగబడిపోతే ఎంత బావుణ్ను? అని ఆక్రోశించింది శిల్పరేఖ మనస్సు. ఆమె ఆలోచనలతో నిమిత్తం లేనట్లు వీనస్ విగ్రహంలా వున్న ఆమె అవయవ పొంకాన్ని చూపులతోనే రేప్ చెయ్యసాగాడు అతడు. అతడి కళ్లల్లో రగులుతున్న కాంక్షను ఆమె ఆడమనసు గ్రహించింది. ''ఎ... ఎ... ఎవరు నువ్వు? ఇక్కడికి నన్నెందుకు తెచ్చారు? నేనలాంటిదాన్నికాదు! ప్లీజ్ నన్నొదిలిపెట్టు?'' రెండు చేతులూ ఎత్తి దణ్ణం పెట్టింది శిల్పరేఖ. దణ్ణం పెట్టడానికి చేతులు పైకెత్తినప్పుడు బయల్పడిన వక్ష సంపదను చూసి అతడు పెదాలను నాలుకతో తడుపుకుంటూ లొట్టలు వేశాడు. ఇది గమనించి శిల్పరేఖ తన అరచేతులతో వక్షస్థలాన్ని కప్పుకుంది.

ఆ గెడ్డంవాడు తిరిగి ఈ లోకంలోకి వస్తూ ''వెల్! నేనెవరని అడిగావుకదూ?



ఎవరినైతే నీకెందుకు బేబీ! వయసులో వున్న ఓ మగాణ్ణి! ఏ ఆడదాన్నయినా ఆనందపుటంచులకు తీసుకెళ్లి ఆహా అనిపించగల సత్తా ఉన్నవాణ్ణి... అని అతడింకా ఏదో చెప్పబోతుండగా శిల్పరేఖ మధ్యలోనే ఖండించి "మీ అమ్మను కూడానా?" ముక్కుపుటాల్ని విశాలం చేసి రోషంగా అడిగింది.

"యూ బిచ్! ఏం కూశావే?" అంటూ అతడు ఈడ్చి శిల్పరేఖ చెంపమీద కొట్టాడు

అప్రయత్నంగా "అమ్మా" అని అరిచి చెంపను తడుముకుంది. ఎర్రటి బుగ్గమీద ఐదువేళ్లు తట్టు తేలాయి. తనకు ఊహ తెలిశాక తననెవరూ అలా కొట్టలేదు. అమ్మకు తనంటే ప్రాణం. తండ్రి సరేసరి! కాలేజీలో బి.ఎస్సి చదువుతున్నా ఇప్పటికీ చిన్న పిల్లలా ముద్దుచేస్తుంటాడు అన్నయ్య పోలీసాఫీసర్. ఎస్పైగా ఈ ఊళ్లోనే పనిచేస్తున్నాడు. కానీ ఏమి లాభం? పద్మవ్యూహంలో చిక్కుకున్న అభిమన్యుడిలా అయింది తన పరిస్థితి. తనకోసం ఇంట్లినిపాదీ ఎంత బెంగపెట్టుకున్నారో? అసలు తను ఈ బూత్ బంగళామండి ప్రాణాలతో బయటపడగలదా ? ఆ ఊహరాగానే ఆమెకు డిసెంబర్ చలిరాత్రిలోకూడా చిరుచెమటలు పోశాయి. తుఫానుగాలికి చిగురుటాకులా వణికిపోయింది.

శిల్పరేఖ ఏదో ఆలోచిస్తుందని గ్రహించిన గెడ్డంవాడు "ఏమిటి బేబీ? ఏదో డీప్‌గా ఆలోచిస్తున్నావ్? ఇక్కడినుండి ఎలా బయటపడాలనా? ఇటీజ్ వెరీ వెరీ సింపిల్! ఈ రాత్రికి నేను చెప్పినట్లు విన్నావంటే నిన్ను క్షేమంగా ఇల్లు చేర్చే పూచీ నాది. ఓకే. అలా అని గ్యారంటీ గీరంటీ ఏమిటని? నన్నే కోర్టులో ప్లీడర్లా క్రాస్ చేస్తే నేనేమీ చెప్పలేను. నువ్వు నమ్మాలి. అంతే! వై బికాజ్ ది బాల్ ఈజ్ ఇన్ అవర్ కోర్ట్!" అన్నాడు కొంటెగా అర్ధనగ్నంగా వున్న ఆమె ఎద పొంగుల్ని చూస్తూ. అది గ్రహించిన శిల్పరేఖ మరింత ముడుచుకుని కూర్చుంటూ "ప్లీజ్ నా బట్టలు నాకిచ్చేయి" అంది దీనంగా.

"ష్యూర్! మా పని పూర్తయ్యాక అలాగే ఇస్తాను" అని జవాబిచ్చాడు.

"నాతో మీకేమిటిపని?" అంది బెరుగ్గా శిల్పరేఖ.

అతడు శిల్పరేఖవైపు విసుగ్గా చూసి "బేబీ డోన్ట్‌బీ వెరీ స్మార్ట్! ఒక అందమైన ఆడపిల్లతో మగవాడికి ఇంకేమి పని వుంటుంది? ఆ పనే మాకు నీతో వుంది. నీతో బ్లూఫిల్మ్ తీసి బిజినెస్ చేస్తాం! అర్థమైందా? మాతో సహకరిస్తే నువ్వు సుఖపడతావు. ఒక్కరాత్రికి పదివేలు సంపాదిస్తావు. కాదని తిరగబడ్డావనుకో బలవంతంగా నిన్ను రేప్‌చేయాల్సుంటుంది. అఫ్‌కోర్స్ బ్లూఫిల్మ్ చిత్రీకరణలో అదికూడా ఓ వెరైటీ అనుకో! " అంటూ గెడ్డంవాడు విషపునవ్వు నవ్వాడు. గ్లాసులో మిగిలివున్న ద్రవాన్ని ఒక్కగుక్కలో తాగేసి ఖాళీ గ్లాసుని గోడకేసి విసిరాడు. అది గోడకు ఢీకొని భళ్లున బద్దలైంది. బద్ధకంగా ఒళ్లు విరుచుకుంటూ "రేయ్! తాగింది చాలుకానీ ఇహ బయటకు తగలడండి. ముందు మందుంటే మీకు ప్రపంచంతోనే పన్లేదు" విసుక్కున్నాడు గెడ్డంవాడు.

"ఎస్. బాస్! అంటూ ఒకరితర్వాత ఒకరు ఐదుమంది యువకులు గదిలోనుండి తూలుకుంటూ బయటకువచ్చారు. వారిలో ఒకడి భుజంమీద వీడియో కెమెరా వుంది. అంతా పచ్చి రక్తం తాగే కసాయివాళ్లలా చాలా రఫ్‌గా వున్నారు.

"వెల్! లుక్ బేబీ! ఈ రాత్రికి నువ్వు ద్రౌపదిపాత్రలో జీవించాలి. మేమేమో పంచ పాండవులమన్నమాట. సారీ! లెక్క తప్పొస్తుందికదూ! ఆరుమందిని పంచపాండవులంటే గణితం కోప్పడుతుంది! పోనీ నన్ను కర్ణుడనుకుని ఎడ్జస్టయిపో! ఓకె!" అంటూ తన జోక్‌కు తానే విరగబడి నవ్వాడు గెడ్డంవాడు. అనుచరులు అతడి నవ్వుతో శృతికలిపారు.

కథ క్లైమాక్స్‌కు వచ్చిందని శిల్పరేఖ గ్రహించింది. వాళ్లంతా తప్పతాగి వున్నారు. ఆడది... పైగా పూర్తి నగ్నంగా వుంది. ఇదెక్కడికి పోగలదని నిర్లక్ష్యంగా వున్నారు. హాలు దాటితే ముందువైపు రెండు గదులు మాత్రమే వున్నట్లున్నాయి. వాటి తలుపులు బార్లా తెరిచి వుండడం శిల్పరేఖ ఓరకంట గమనించింది. బాస్ అవబడే ఆ గెడ్డం వెధవ అనుచరులు ముందుమైకంలో తలుపులు బార్లా తెరిచి వచ్చారని ఆమె గ్రహించింది. తప్పించుకునేందుకు ఇదే అద్భుతమైన అవకాశం. వాళ్ల ఓవర్ కాన్ఫిడెన్స్, అజాగ్రత్తలు తన పాలిట వరంగా పరిణమించాయి. రన్నింగ్ రేస్‌లో పాల్గొనే అంతర్జాతీయ అథ్లెట్‌లా శిల్పరేఖ బాగా దమ్ముతీసుకుని మెరుపువేగంతో బెడ్ దిగి బాణంలా బయటకు దూసుకుపోయింది. ఆమెని వెంబడించబోతున్న అనుచరులను ఆపి "వంటెంటి కుందేలా అది! ఎంత దూరం పరోతుందో పోనీ!" కూల్‌గా అంటూ రెంటు క్షణాలాగి "కాలూ! ఎటాక్ హర్" అన్నాడు. కాలూ అనబడే ఆ ఆఫ్రికన్ కోబ్రా విద్యుద్వేగంతో అతడి మెడలోనుండి సర్రున కిందికి జారి

## మగాడు



"నిన్ను ఓడించే మొనగాడు లేడని కోతలు కోశావుగా... మరి ఆ వస్తాదు అంత ఛాలెంజ్ చేస్తుంటే బరిలోకి దూకవే" అడిగాడు రంగారావు వస్తాదు మల్లయ్యని.

"వాడు కామకోమనేది మొలతాడు కట్టిన మగాణ్ణే... మరి నేను మొలతాడు కట్టలేదుగా" నవిగాడు వస్తాదు మల్లయ్య.

— కవితావర్ష (గుంటూరు)

శిల్పరేఖను వెంబడించింది.

బంగళా బయటకు రాగానే శిల్పరేఖ కాళ్లకు ఇసుక తగిలింది. నక్షత్రాల కాంతిలో కనుచూపు మేర ఎటుచూసినా ఇసుకదిబ్బలే కనిపించాయి. అదేదో ఎడారి ప్రాంతంలా వుంది. ఇసుకలో పరుగెత్తడం కష్టంగా వుంది. కాళ్లు కూరుకుపోతున్నాయ్! ఆకలిగా, దాహంగా వుంది. కానీ తప్పదు. పరుగు ఆపితే మాన ప్రాణాలు దక్కవు. ఓ చెంప పరుగెడుతూనే ఎవరైనా తనను వెంటాడుతున్నారేమోనని భుజంమీదుగా తలతిప్పి చూసింది. "మైగాడ్ ఆఫ్రికన్ కోబ్రా!" అప్రయత్నంగా గొణుక్కుంది శిల్పరేఖ. కేవలం పది అడుగుల దూరంలో బుసలు కొడుతూ తనను వెన్నాడుతోంది. అర నిమిషం అలుపు తీర్చుకోవడానికి ఆగినా దాని కోరల్లోని విషం తన శరీరంలోకి ఇంజక్ట్ చేస్తుంది. ఏ యాంటీ పీనమ్‌లూ పనిచేయని డెడ్లీ పాయిజనస్ స్నేక్ అది. ప్రాణభయంలో పంటి బిగువున ఒగురుస్తూ, అగమ్య గమ్యంవేపు పరుగెడుతోంది. క్రమేపీ ఇద్దరిమధ్య దూరం తరిగిపోసాగింది. అలా మరో పది నిమిషాలు పరుగెత్తి నిస్త్రాణగా ఒక ఇసుకదిబ్బమీద సొమ్మసిల్లి పడిపోయింది.

మరుక్షణం ఆఫ్రికన్ కోబ్రా శిల్పరేఖను చేరుకుని, ఆమె పన్నని పొట్టపైకి పాకింది. పడగ విప్పి తదేకంగా ఆమె మొహంలోకి చూడసాగింది ఛార్జ్ చెయ్యడానికి సిద్ధపడుతూ. శిల్పరేఖ నీరసంగా కళ్లుతెరిచి చూసింది. తన మొహానికి నాలుగైదంగుళాల దూరంలో ఆఫ్రికన్ కోబ్రా పడగ! ఒక్క క్షణం ఆమె శరీరం షాక్‌తో పెరలైజ్డ్ అయింది. మరుక్షణం కంఠనాళాలు తెగిపోయేలా ఆమె గొంతులోనుండి చావుకేక వినిపించింది.

ఉలిక్కిపడి కళ్లు తెరిచింది శిల్పరేఖ. కళ్లు నలుముకుని మరీ చూసింది. అది తనిల్లే. తన నిక్షేపంలా నైట్‌లో డ్రాయింగ్ రూమ్‌లో టేబిల్ ముందు కుర్చీలో కూర్చుని వుంది. బూత్ బంగళా లేదు. గెడ్డం వాడు లేదు, ఆఫ్రికన్ కోబ్రా అసలే లేదు! టేబిల్‌మీది టైమ్‌పీస్ పన్నెండు గంటలు సూచిస్తోంది. 'ఝడుపు కథల పోటీ'కి ప్లాట్ గురించి ఆలోచిస్తూ అలాగే టేబిల్‌మీద తలవాల్చి నిద్రపోయింది. నిద్రలో కల. అది కలా? వ్వాట్ ఏ టెర్రిబుల్ డ్రీమ్? గుండెల మీద చెయ్యేసుకుంది శిల్పరేఖ. టేబిల్ మీది మంచినీళ్ల గ్లాసందుకుని ఒక్క గుక్కలో తాగేసింది గ్లాసుడు నీళ్లు. ఇంకా గుండె దడ తగ్గలేదు. "ఏమిటే! చాలాసేపట్నుంచి ఏదేదో కలవరిస్తున్నావ్, పీడకలేదైనా వచ్చిందా?–" పక్క గదిలోనుండి శశిరేఖ తల్లి ఆవులిస్తూ వచ్చి కూతుర్ని పరామర్శించింది. "కలంటే కలకాదు మమ్మీ! హారిబుల్ డ్రీమ్!" అని నిట్టూర్చింది — "యురేకా! నా కలనే కథగా రాస్తే! వండర్‌ఫుల్ ఐడియా!" సంబరపడింది శిల్పరేఖ.

☆ ★ ☆